ప్రజావాణిలో ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ విజయేందిరబోయి

ఫిర్యాదులు పరిష్కరించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, నవంబర్ 4 : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార దినం సందర్భంగా ప్రజల నుంచి అందిన అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులతో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారులు మండలంలో సమగ్ర ఇంటింటి సర్వేను పర్యవేక్షించాలన్నారు. ప్రజావాణికి మొత్తం 76 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్వో కేవీవీ రవికుమార్, జెడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ నర్సింహులు, ఆర్డీవో నవీన్, ఏవో శంకర్ పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు దరఖాస్తులు చేసుకోవాలి

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిర బోయితెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శైలేంద్రకుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. 1 జనవరి 2025 నాటికి 18 ఏండ్లు నిండిన యువత ఫారం-6 ద్వారా ఈ నెల 28 వ తేదీ వరకు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా 98,220 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 17వేల దరఖాస్తులు పరిష్కరించినట్లు తెలిపారు.

గ్రామ పంచాయతీలకు సంబంధించి 8190, మున్సిపాలిటీల్లో 55,199 దరఖాస్తులు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 34,831 దరఖాస్తులు ఉన్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, డీపీఆర్వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి కృషి చేయాలి

- కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, నవంబర్ 4: జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి బదిలీపై నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా బెన్ షాలం బాధ్యతలు తీసుకున్న అనంతరం కలెక్టర్‌కు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 15 అర్జీలు వచ్చాయి. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ధాన్యంలో తేమశాతం తక్కువగా ఉండాలి

దేవరకద్రలో ధాన్యం పరిశీలిస్తున్న రవినాయక్

దేవరకద్ర, నవంబర్ 4 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యంలో తేమ శాతం తక్కువగా ఉండేలా తీసుకువచ్చి మంచి ధర పొందాలని జిల్లా ప్రత్యేకాధికారి రవినాయక్ రైతులకు సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌కు వచ్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మార్కెట్‌లో విక్రయించే ధాన్యాన్ని నాణ్యతతో తీసుకురావాలని, చెత్తా చెదారం లేకుండా, తేమ తక్కువగా ఉన్న ధాన్యాన్ని తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర లభిస్తుందని వివరించారు. అయితే కొద్ది మంది రైతులు మార్కెట్‌కు వచ్చే రైతులకు మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు లేవని, కనీసం తాగునీరు కూడా లేదని జిల్లా ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే అధికారులను పిలిపించి మార్కెట్‌లో తాగునీటి వసతి కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్, పీఏసీసీఎస్ సీఈవో శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారిగా రవి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, నవంబర్ 4: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకాధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి పాలమూరు పరిధిలో మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ-గద్వాల, నారాయణపేట జిల్లాలకు ప్రత్యేకాధికారిగా గుగులోతు రవినాయక్ ఐఏఎస్ నియామకం అయ్యారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి

వానకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రత్యేకాధికారి జి.రవినాయక్ ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ కలెక్టరేట్ నుంచి మహబూబ్‌నగర్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ-గద్వాల, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాలు, వ్యవసాయ, సహకారశాఖ అధికారులు, డీఆర్‌డీవోలు, ఆర్డీవోలతో వీసీ నిర్వహించారు.

పత్తి కొనుగోళ్లు చేపట్టాలి : బీఆర్ఎస్ నేత ఆశిరెడ్డి

మక్తల్, నవంబర్ 4 : ప్రభుత్వం వెంటనే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధనం చేస్తామని బీఆర్ఎస్ నాయకుడు రాజుల ఆశిరెడ్డి అన్నారు. మక్తల్ మండలంలోని గుడిగండ్ల గ్రామం సమీపంలోని శ్రీలక్ష్మీదుర్గా ఆంజనేయ పత్తిమిల్లును సోమవారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. పది రోజుల కిందట పత్తి మిల్లులో సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి వారం గడుస్తున్నా పత్తి కొనుగోళ్లు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా పత్తి కొనుగోలుకు అనేక నిబంధనలు విధించడంతో రైతులు పత్తిని అమ్మకోకుండా వాహనాలతో వేచి ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. కార్యక్రమంలో నాయకులు పూజారి కురుమయ్య, నర్సింహ లిడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, జయానంద్, విష్ణువర్ధన్‌రెడ్డి ఉన్నారు.

లింగంపల్లిలో సీసీఐ కేంద్రం ప్రారంభం

మక్తల్, నవంబర్ 4 : మండలంలోని లింగంపల్లిలో సోమవారం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు మార్కెట్ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గంలో ఇప్పటికే గుడిగండ్ల, తిప్రాస్‌పల్లి వద్ద పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తాజాగా లింగంపల్లి వద్ద కూడా ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, సీసీ అధికారి రవి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్‌గా మహబూబ్‌నగర్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పని చేయుటకు M/F కావలెను. అర్హత 10th ఆపై. వయస్సు: 25 ఆపై. సంప్రదించండి: 9393055164.

MBNR NT-331513

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

బిల్లులు చెల్లించమని కోరితే అరెస్టులా..?

- ప్రభుత్వంపై మాజీ సర్పంచుల ఆగ్రహం
- హైదరాబాద్‌కు తరలివెళ్తున్న మాజీ సర్పంచుల ముందస్తు అరెస్టు
- పలు చోట్ల గృహ నిర్బంధం

జడ్చర్ల పోలీసుల అదుపులో ఉన్న వివిధ గ్రామాల మాజీ సర్పంచులు

జడ్చర్ల/మహబూబ్‌నగర్/బాలానగర్, నవంబర్ 4 : గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టడంతో మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. సోమవారం ఉదయం నుంచి వారివారి ఇండ్ల దగ్గరకు పోలీసులు వెళ్లి తీసుకువచ్చి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి అప్పులపాలైన మాజీ సర్పంచులు బాధలు వర్ణనాతీతమన్నారు. గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులను అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్య అన్నారు. అరెస్టు అయినవారిలో మాజీ సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, ప్రణీల్, బాలసుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, రాజేశ్వర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. బాలానగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులను ఎస్సై తిరుపాజీ ముందస్తు అరెస్టు చేశారు. గతంలో సర్పంచులు పదవీ కాలంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరుతూ చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న మాజీ సర్పంచులు తిరుపతినాయక్, గోపినాయక్, రమేశ్‌నాయక్, బాలూనాయక్, రాంబాబు, రమేశ్ తదితరులను ముందస్తు అరెస్టు చేశారు. రాజాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆరు గురు మాజీ సర్పంచులను సోమవారం ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై రవి తెలిపారు. మహబూబ్‌నగర్ మండలంలో పలు గ్రామాల మాజీ సర్పంచులను మహబూబ్‌నగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్ గొడుగు యాదయ్య, ప్రతాప్‌కుమార్, శ్రీను తదితరులు ఉన్నారు.

అరెస్టులు అన్యాయం

దేవరకద్ర, నవంబర్ 4 : హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు తరలివెళ్తున్న మాజీ బస్వాపూర్, కోయిల్‌సాగర్, గద్దెగూడెం సర్పంచులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచులు హన్మంతు, గురుప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కష్టపడి డబ్బులు ఖర్చు చేయగా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా తాత్సారం చేస్తున్నదని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు హైదరాబాద్‌కు వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేయడం అన్యాయం అన్నారు.

అరెస్టులకు భయపడేది లేదు

ఊట్కూర్, నవంబర్ 4 : కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ అరెస్టులకు భయపడేది లేదని తిప్రాస్‌పల్లి గ్రామ సర్పంచ్ సుమంగళ అన్నారు. సోమవారం మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ పిలుపు మేరకు తిప్రాస్‌పల్లి, బిజ్వారం గ్రామాల మాజీ మహిళా సర్పంచులు సుమంగళ, గవి నోళ్లే సావిత్రమ్మలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహిళా సర్పంచులు మాట్లాడుతూ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

నవాబ్‌పేట, నవంబర్4 : మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేశారు. ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి, సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో మాజీ ఎంపీపీ శీనయ్య, మాజీ సర్పంచ్ గోపాల్‌గౌడ్, నాయకులు మెండె అంజయ్య, మల్లెపాగ నర్సిములు, సంపత్‌కుమార్, ఇర్షాన్, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అరెస్టులు హేయమైన చర్య

భూత్పూర్, నవంబర్ 4 : మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని హైదరాబాద్ తరలి వెళ్తున్నారని వారిని ముందుస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ హేయమైన చర్య అని మాజీ సర్పంచ్ వెంకటయ్య అన్నారు. సోమవారం భూత్పూర్ పోలీసులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. అరెస్టు అయిన వారి లో మాజీ సర్పంచులు ఆంజనేయులు, నర్సింహాగౌడ్, శ్రీనివాస్, శేఖర్, యాదయ్య తదితరులు ఉన్నారు.

అరెస్టులు తగదు

మద్దూర్, నవంబర్ 4 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు తరలు తున్న మాజీ సర్పంచులను అరెస్టు చేయడం తగదని మాజీ సర్పంచులు అన్నారు. మండలంలోని భూనీడ్, జాదురావుపలల్లి, నాగిరెడ్డిపల్లి సర్పంచులు వెంకటేశ్, రాజశేఖర్, గోపాల్ తదితరులను మద్దూరు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. అదేవిధంగా కొత్తపల్లి, రెనివట్ల సర్పంచులు సుభాషిణి, భవాని హౌస్ అరెస్టు చేశారు.

మక్తల్‌లో..

మక్తల్/మరికల్, నవంబర్ 4 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని హైదరాబాద్ తరలుతున్న మాజీ సర్పంచులను సోమవారం మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో వారిని ముందస్తు హౌస్ అరెస్టులు చేశారు. మరికల్ మాజీ సర్పంచ్ గోవర్ధన్, పల్లెగడ్డ సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్యను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

మూసాపేట/చిన్నచింతకుంట నవంబర్ 4 : మూసాపేట మండలంలోని జానంపేట సర్పంచ్ శ్రీనివాసులును అరెస్టు చేశారు. అదేవిధంగా సంకలమద్ది సర్పంచ్ డి స్వరూపను, చక్రాపూర్ సర్పంచ్ శైల జాళ కాశ్‌రెడ్డిలను గృహనిర్బంధం చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అడ్డాకుల మండలంలోని కాటవరం సర్పంచ్ విజయలక్ష్మీరాజునాయక్‌ను గృహనిర్బంధం చేసినట్లు, తిమ్మాయిపల్లి సర్పంచ్ ఆంజనేయులును అరెస్టు చేసినట్లు అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అదేవిధంగా చిన్నచింతకుంట మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు అరెస్టు చేశారు.

భూత్పూర్ పీఎస్‌లో బీఆర్ఎస్ మాజీ సర్పంచులు

మక్తల్‌లో మాజీ సర్పంచులను అరెస్టు చేసిన పోలీసులు

మద్దూర్ పీఎస్‌లో మాజీ సర్పంచులు

సర్వేకు ప్రజలు సహకరించాలి : కలెక్టర్

జడ్చర్ల : సమగ్ర సర్వే శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

జడ్చర్ల, నవంబర్ 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు తగిన సమాచారం అందించి సహకరించాలని కలెక్టర్ విజయేందిరబోయి కోరారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి సోమవారం జడ్చర్ల లోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో జడ్చర్ల మండలానికి సంబంధించిన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జడ్చర్ల పట్టణానికి సంబంధించిన ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి మొదటగా ఇండ్ల జాబితా తయారీ చేయాలని సూచించారు. ఇంటి వివరాలు సేకరించి ఇంటికి స్టిక్కర్ వేయాలని తెలిపారు. ఒక్కో ఎన్యుమరేటర్ 150ఇండ్లను ఒక బ్లాక్‌గా ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్కోబ్లాక్‌కు ఒక ఎన్యుమరేటర్, పదిబ్లాక్‌లకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించినట్లు వివరించారు. ఎన్యుమరేటర్లు ఇంటింటికి సర్వేకు వెళ్లినప్పుడు కుటుంబం పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. ఈ సర్వేపైనే కుటుంబ భవిష్యత్తుఆధారపడి ఉంటుందని అందుచేత ఏ చిన్న పొరపాటు జగకుండా జాగ్రత్తగా సర్వే తయారు చేయాలని సూచించారు. ఏ రోజుకు ఆరోజు సేకరించిన కుటుంబాల వివరాలను డేటా ఎంట్రీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ బ్రహ్మం గౌడ్, ఎంపీడీవో విజయకుమార్, ఎంఈవో మంజూలాదేవి, ఏపీఎం మాల్యానాయక్, ప్రిన్సిపాల్ సుకన్య తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, నవంబర్ 4 : సమగ్ర కుటుంబ సర్వే కులగణన విధుల్లో ఉపాధ్యాయులకు ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలని పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మదన్‌మోహన్ యాదవ్, సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం కలెక్టర్ విజయేందిర బోయికి వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలో సర్వే విధులు నిర్వహించేందుకు 30-40 కిలోమీటర్ల దూరం ప్రయాణించి రావాలంటే ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారితో పాటు గర్భిణులకు, చంటిపిల్లల తల్లులను సర్వే విధులు మినహాయించాలని పేర్కొన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

భూత్పూర్/మూసాపేట నవంబర్ 4 : సామాజిక, ఆర్థిక సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. సోమవారం స్థానిక పాలమూరు ఐటీఐ కళాశాలలో ఎంపీడీవో అధ్యక్షతన జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వే సమావేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేలో ఎక్కడా తప్పులేకుండా చేయాలని, తప్పులు చేస్తే లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని వివరించారు. అంతకుముందు మూసాపేట రైతువేదికలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేలో పారపాట్లు రానీయొద్దు

దేవరకద్ర, నవంబర్ 4 : సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరపాట్లు రాకుండా చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలల్లో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనే ఎన్యుమరేటర్, సూపర్ వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సర్వేలో సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా, ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలన్నారు. అనంతరం సర్వేపై శిక్షకుడు వేణుగోపాల్ ఎన్యుమరేటర్‌లకు సర్వేపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎంపీవో శ్రీనివాసులు, ఎంఈవో బలరాం, ఏవో రాజేంద్రఅగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వేపై శిక్షణ

ఊట్కూర్, నవంబర్ 4 : మండలకేంద్రంలోని రైతువేదికలో ఎన్యుమరేటర్లకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సోమవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ధనుంజయగౌడ్ మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు ఈ నెల 6 నుంచి తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కులం, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. టీవో టీఎం కృష్ణ, సత్యపాల్, బన్నేష్ సర్వే జాబితాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ చింత రవి, ఎంపీవో రాజు, ఏఎస్‌వో చేతన్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

సర్వే బాధ్యతగా చేపట్టాలి

హన్వాడ, నవంబర్ 4 : బుధవారం నుంచి నిర్వహించే కుటుంబ సర్వే ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని తాసీల్దార్ కిష్టానాయక్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో కుటుంబ సర్వేపై ఉపాధ్యాయులకు సర్వేపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో యశోదరమ్మ, ఎంఈవో గోపాల్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ

నారాయణపేట రూరల్, నవంబర్ 4: మండలంలోని జాజాపూర్ రైతువేదికలో సోమవారం సమగ్ర కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంపీడీవో సుదర్శన్ ప్రారంభించి మాట్లాడారు. మండలంలో మొత్తం ఈ సర్వేలో 116 మంది ఎన్యుమరేటర్లను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ట్రైనింగ్ ఆర్పీలు రవి, రఘువీర్, శ్రీనివాస్ సర్వే అంశాలు, వాటిని పూర్తి చేసే విధానంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీవో బాలాజీ, సూపరింటెండెంట్ వెంకట్‌ప్రసాద్, సూపర్ వైజర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

సర్వే సమగ్రంగా చేపట్టాలి

నవాబ్‌పేట, నవంబర్ 4 : ఈనెల 6వ తేదీ నుంచి నిర్వహించతలపెట్టిన సర్వే సమగ్రంగా చేపట్టాలని తాసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన జనగణన ఎన్యుమరేటర్ల, సూపర్‌వైజర్లకు ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరానికి తాసీల్దార్ శ్రీనివాస్ హాజరై పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, ఎంఈవో నాగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

సర్వేపై ఉపాధ్యాయుల శిక్షణ

మాగనూరు/కృష్ణ, నవంబర్ 4 : మాగనూరు, కృష్ణ మండలకేంద్రాల్లో సోమవారం ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుంచి చేపట్టనున్న సర్వేపై తాసీల్దార్ దయాకర్‌రెడ్డి, ఎంపీడీవోలు జానయ్య, రహ్మతుద్దీన్‌లు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

సర్వే పటిష్టంగా నిర్వహించాలి

మక్తల్, నవంబర్ 4 : ఈనెల 6వ తేదీ నుంచి చేపట్టనున్న సమగ్ర కుటుంబ సర్వేను పటిష్టంగా నిర్వహించాలని ఎంపీడీవో రమేశ్ సూచించారు. సోమవారం మక్తల్ ఎంపీపీ కార్యాలయంలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో అనిల్‌గౌడ్, వ్యవసాయ అధికారి మిథున్‌చక్రవర్తితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

జోగినుల ఆర్థిక స్వావలంభనకు కుట్టు మిషన్ శిక్షణ

మరికల్, నవంబర్ 4: ఒంటరి మహిళలు, జోగినులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ఎంఐపీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర జోగిని వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ హాజమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం హాజమ్మ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మట్లాడారు. జిల్లాలోని ప్రతి మండలంలో మహిళలు స్వశక్తితో ముందుకు సాగేందుకు నాలుగు నెలలపాటు కుట్టు శిక్షణ కేంద్రాలను నిర్వహించి వారికి ఉచితంగా మిషన్లు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఎంపీవో పావని, బీఆర్ఎస్ నాయకులు మహిళలు ఉన్నారు.

రాచాలలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న రాష్ట్ర పరిశీలకులు

క్రీడలకు పూర్వ వైభవం

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 4 : గ్రామస్థాయిలో తరుచూ అన్నీ రకాల ఆటల పోటీలను నిర్వహిస్తే క్రీడలకు పూర్వవైభవం వస్తుందని రాష్ట్ర పరిశీలకుడు పీడీ ప్రభాకర్, మాజీ ఎంపీపీ దోనూరు నాగార్జునరెడ్డి చెప్పారు. అడ్డాకుల మండలంలోని రాచాల జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న 68వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలికలు, అండర్-19 బాలుర కబడ